నేటి దినపత్రిక
# సూర్య

శనివారం
27 జనవరి
2024
పేజీలు 8

పల్నాడు జిల్లా





# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## -పల్నాడు జిల్లాలో ఆకట్టుకున్న సంబరాలు

**నరసరావుపేట మేజర్ న్యూస్**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బ్రిటిష్ ప్రభుత్వ చట్టాన్ని రద్దుచేసి భారత ప్రభుత్వ రాజ్యాంగం అమల్లోకి తీసుకువచ్చిన రోజు. అన్ని వర్గాల ప్రజలకి సమాన హక్కులు అమల్లోకి వచ్చిన రోజు. మహిళలకు విద్యా హక్కు కల్పించి అమలపరిచిన రోజు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళలకు ఓటు హక్కు కల్పించి అమలుపరచిన రోజు. అందుకని చారిత్రాత్మకంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ రిపబ్లిక్ పరేడ్‌లో ఆంధ్రప్రదేశ్ శకటం అందరినీ దృష్టిని ఆకర్షించింది. విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలకు అద్దం పట్టేలా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మిగతా 3వ పేజీలో







# అంతుబట్టని జగన్ మార్క్ రాజకీయం

**సామాజిక అంశాల పరంగా అభ్యర్థులు**

- 75 శాతం పదవులు బీసీలకు కేటాయింపు
- 3159 పదవులు బీసీలకే కేటాయించిన వైనం
- స్థానిక పీఠంలో మహిళలకు 50 శాతం
- నర్సరావుపేట ఎంపి అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్
- 2024 ఎన్నికల్లో బీసిలకు సీట్లు సింహ భాగం బీసిలకే

3 లో



## జన బాహుళ్యంలో..
# పట్టు జారుతోందా..!?

- క్షేత్ర స్థాయి నుంచే కనిపిస్తోన్న అసంతృప్త రాగాలు
- శ్రేణుల్లో బలం ఉన్నా..నేతల్లో కొరవడిన ఐక్యత
- అందరు కలిసి ఉన్నట్లుగా కలరింగ్..లోన మాత్రం గోతులే
- వైసిపికి భారీ నష్టమేనంటున్న విశ్లేషకులు
- ఐప్యాక్ సర్వేపై పెట్లుబుకుతోన్న అసంతృప్తి
- సర్వే కారణంగా సీటును కోల్పోతున్నామంటోన్న నేతలు
- సెగ్మెంట్‌ల మార్పు కూడా అసంతృప్తి జ్వాలలే

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ఒక్క చాన్సు అంటూ ప్రజల్లోకి వెళ్ళి వారి అభిమాన్ని చూరగొన్న వైసిపి 2019 ఎన్నికల్లో ఝుంఝూత మారతంలా దూసుకొచ్చి అధికారాన్ని కైవశం చేసుకుంది. అధికారం చేపట్టిన నాలుగున్నర ఏళ్ళకే వైసిపి చరిస్మా మసకబారిందా అన్న సంశయం వ్యక్తమవుతోంది. నవరత్నాల మేనిఫెస్టోతో అన్నీ వర్గాలకు భరోసా నిస్తున్న జగన్ సర్కార్ కేడర్‌ను సంతీప్తి పరచలేక పోయిందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఒక వైపు నేతల మధ్య సమన్వయం లేకపోవడం..మరో వైపు ద్వితీయశ్రేణి నేతల ఆగడాలతో పార్టీ చరిస్మాను కోల్పోతుందన్న ప్రచారం జోరుగా మిగతా 3వ పేజీలో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు









సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ఎందరో పోరాటయోధుల ప్రాణ త్యాగాలతో వచ్చిన స్వాత ంత్ర్యానంతరం, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యా ంగం అమలైన పవిత్రమైన రోజే గణతంత్ర దినోత్సవమని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం 75వ రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని ముందుగా వైయస్‌ఆర్సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను మంత్రి అంబటి ఆవిష్కరించి, గౌర వ వందనం చేశారు. అనంతరం స్థానిక ఏరియా వైద్య శాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . ముందుగా జెండా వందనం చేసి ఏరియా వైద్యశాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందికి ఆయన ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, నాయకులు వైయస్‌ఆర్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు, ఏరియా వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

**"కన్నా" క్యాంపు కార్యాలయం వద్ద...**

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి పట్టణ "కన్నా" క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహాత్ములకు నివాళులర్పించి జాతీయపతాకాన్ని ఎగరవేసి, గౌరవవందనం చేశారు. దేశమంతా బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నడుస్తుంటే, మన రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగ నడుస్తుం దని కన్నా లక్ష్మీనారాయణ దుయ్యబట్టారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎల్లినేడి రామ స్వామి, నియోజకవర్గ పరిశీలకులు తాత జయప్రకాశ్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధులు ఆళ్ళ సాంబయ్య, పూజల వెంకట కోటయ్య, మాజీ మున్సిపల్ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగే శ్వరరావు తెలుగుదేశం- జనసేన పార్టీనాయకులు కార్య కర్తలు అభిమానులు జెండా వందనంలో పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..,**

సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రా జ్ పాల్ అధ్యక్షత రిపబ్లిక్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జి చుక్కా చంద్రపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బిజెపి చేసే పన్నాగాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, జోడో న్యాయ పాదయాత్ర ద్వారా తూర్పు నుండి పడమరకు, ప్రజల సమస్యలను తెలుసు కొని వాటికి పరిష్కారాలు అన్వేషించే దిశగా సాగుతున్న ప్రయత్నాన్ని పార్టీ శ్రేణులు అందరూ మద్దతు పలకాల న్నారు. పిసిసి కార్యదర్శ మాదంశెట్టి వేదాద్రి, బొక్క చిన్నగురు, తుమ్మలగుంట రామకృష్ణ, షేక్ చాంద్ భాషా, జిల్లెల్ల పాలు రాజ్, షేక్ గఫూర్, షేక్ సైదా, షేక్ హైదర్ ఆలీ ,షేక్ గఫూర్, మోహన్ రావు, షేక్ జలీల్ సాహెబ్, కోట ఆనంద్, ఆరిఫ్, జెట్టి శేఖర్, గుజ్జర్లపూడి అబ్రహం, షేక్ అహ్మద్ ,గుడిపూడి హను మంతరావు, షేక్ సుభాని కార్యక్రమంలో పాల్గొన్నారు.

**జై భీమ్ రావ్ భారత్ పార్టీ(జెబీపీ) ఆధ్వర్యంలో...**

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సత్తెనపల్లి 8 వార్డు అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో జై భీమ్ రావ్ భారత్ పార్టీ(జెబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా బడుగు, బలహీన, మైనార్టీ, బీసీ వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా సమాన హక్కులు కల్పిస్తే వాటిని వీరు కాలరాసి నియంతలాగా పాలిస్తున్నారని చెప్పారు. మేము చెప్పిందే చట్టం, రాసిందే శాసనం...మేమే రాజు.. మేమే మంత్రి...అన్నట్లుగా వ్యవహరిస్తున్నా మోడి, జగన్ లకు కర్ణాటక, తెలంగాణ ఫలితాలు వలే బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాంతగి సుధాకర్ రావు, మహంకాళి వెంకట్రావ్, జడ కమల్ కుమార్, నందిగం గురవయ్య, చిట్టిబాబు, వర్ల వెంకటేశ్వర్లు, బొక్క భాస్కర్ రావు, చెన్నం శెట్టి రామకృష్ణ, షేక్ సైదా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**పిఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో ....**

పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్ కెయన్ఆర్ విద్యా సంస్థలు పియుస్ఆర్ డిగ్రీ కాలేజీలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు,బాడిస మస్తాన్ రావు జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సాధించిన సమరయో ధులను వారి ఫలాలను స్మరించుకోవాలని, భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం భిన్నత్వంలో ఏకత్వమని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.

**గణతంత్ర వేడుకల్లో సిఐ ఆంజనేయులు**

పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో సిఐ పి వి ఆంజనేయులు జాతీయ జెండా ఎగుర వేశారు.ఈ కార్యక్రమంలో సిఐ పివి ఆంజనేయులు,ఎస్ఐ రబ్బానీ ఖాన్,ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణారావు,ఏఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## బిన్నత్వంలో ఏకత్వం ప్రపంచంలో ఒక్క భారతదేశంలో మాత్రమే సాధ్యం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



బిన్నత్వంలో ఏకత్వం ప్రపంచంలో ఒక్క భారతదేశంలో మాత్రమే సాధ్యం అయ్యిందని సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ డి.నాగ వెంకటలక్ష్మి అన్నారు. 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకటలక్ష్మి అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డ్ ప్రాంగణంలో, సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థాన ప్రాంగణంలో మువ్వన్నెల పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జూని యర్ సివిల్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇంచార్జి మహమ్మద్ గౌస్, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రియదర్శిని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారురి లింగారెడ్డి, న్యాయవాదులు,న్యాయవాద గుమస్తాలు, నాలుగు న్యాయస్థానాల్లో ఉన్న సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి భవనం పైన సత్తెనపల్లి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇంఛార్జి మహమ్మద్ గౌస్ పతాక అవిష్కరణ గావించారు.

## విజయపురిసౌత్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

విజయపురిసౌత్, మేజర్‌న్యూస్



75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయపురిసౌత్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ డి.వెంకట కొండా రెడ్డి జాతీయ పతా కం ఆవిష్కరించి మాట్లాడారు.అలాగే లాంచీ స్టేషన్ లో మేనేజర్ శివారెడ్డి, హరిత రిసార్ట్ లో మేనేజర్ శ్రీని వాస్,నాగార్జున కొండలో సీ ఏ వెంకటయ్య, ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్ ఎం దుర్గా భవా ని,ఏపీఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వైఎన్ఎస్ చౌదరి, ఏపీఆర్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సరోజిని, ఫిల్టర్ హౌస్ లో జే ఈ లక్ష్మీనారాయణ,సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ డి.మేరీ మంజుల,పీటీజీ పాఠ శాలలో జడ్పీటీసీ మల్లుస్వామి,బికె పాలెం చెంచు కాలనీ ఆశ్రమ పాఠశాలలో హెచ్ ఎం నాగేశ్వరరావు,ఆర్సీఎం పాఠశాలలో హెచ్ ఎం సిస్టర్ సుజిత, క్యాంపు 2 పాఠశాలలో హెచ్ ఎం మల్లికార్జున రావు, క్యాంపు 1 పాఠశాలలో హెచ్ ఎం టి.వెంకటే శ్వర్లు,ప్ర భుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం కాంతారావు,ఎస్టీ హాస్టల్ లో వార్డెన్ యేషయ్య జాతీయ జెండాలను ఎగుర వేసి ఆనాటి త్యాగధనుల గురించి వివరి ంచారు. కార్యక్ర మంలో జే ఈ కోటేశ్వరరావు, స్వామి,విన యతుల్లా, పులుసు వీరారెడ్డి,వార్డెన్ టి.వెంక టేశ్వర్లు పాల్గొన్నారు.

## రెంటచింతల పంచాయతీ కార్యాలయంలో...

రెంటచింతల మేజర్ న్యూస్



75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెంట చింతలలోని పంచాయతీ కార్యాలయం,ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లో ఈ సంద ర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఎస్సై కె వి నారా యణరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరం కితం కావాలని పిలుపునిచ్చారు.మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో దాసరి చౌడేశ్వరి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవి ష్కరించి గౌరవ వందనం, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిం చారు. పలు కార్యక్రమంలో వైఎస్ఆర్ వైఎస్ఆర్సిపి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెదకూరపాడు సెయింట్ ఆన్స్ పాఠశాలలో ...

పెదకూరపాడు మేజర్‌న్యూస్



ప్రతి పౌరుడు దేశ అభ్యున్నతికి కృషి చేయడమే రాజ్యాంగానికి ఇచ్చే అసలైన గౌరవమని పెదకూరపాడు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేలంగిని జ్యోతి పేర్కొన్నారు. పెదకూరపాడు లోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సిస్టర్ వేలంగిణీ జ్యోతి ఆధ్వర్యంలో శు క్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అణువణువు దేశభక్తి ప్రజ్వరిల్లేలా ఘనంగా వేడుకలు నిర్వహించారు. సిస్టర్ జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం గావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. నేటి బాలలే రేపటి పౌరులు కనుక విద్యార్థులందరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని దేశ భక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. దేశ చరిత్రనే మలుపు తిప్పిన రాజ్యాంగాన్ని అమలు చేసుకున్న రోజు కాబట్టే గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగాన్ని రచించిన వారిని కేవలం స్మరించుకోవడం మాత్రమే కాదని, రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. అనంతరం సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు. విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.





## కారంపూడి తాసిల్దార్ కార్యాలయంలో ....

కారంపూడి మేజర్ న్యూస్

పల్నాడు జిల్లా కారంపూడి మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు యాదవ్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరిం చారు. అనంతరం విద్యార్థిలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొని జండా వందనం చేశారు.

**వాసవి క్లబ్, వనిత వారి ఆధ్వర్యంలో....**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం నందు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కారంపూడి వాసవి క్లబ్ మరియు వాసవి క్లబ్ వనిత వారి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ ,అమరజీవి పొట్టి శ్రీరాములు గార్లకు పూలదండలు వేసి కొబ్బరికాయలు కొట్టి స్వతంత్ర సమరయోధులందరికీ నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ వాసవి క్లబ్ అడిషనల్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు క్లబ్బు ప్రధాన కార్యదర్శి ఆతుకూరి భాస్కర్, వనిత క్లబ్ అధ్యక్షురాలు కరాలపాటి శ్రావణి వనిత క్లబ్ సభ్యులు సూరే నాగజ్యోతి,సూరే గీత, సూరే పరిమళ ,భవిరిశెట్టి సీతామహాలక్ష్మి ,కరాలపాటి లక్ష్మి, కరాలపాటి విజయలక్ష్మి, కరాలపాటి కృష్ణవేణి, సిహెచ్ .శిరీష ,ఈ .విజయలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగినది.

## జన బాహుళ్యంలో.. పట్టు జారుతోందా..!?

(మొదటి పేజీ తరువాయి)

సాగుతోంది. ఈనేపథ్యంలో పార్టీ అధిష్టానం ఐ ప్యాక్ టీం సర్వే ప్రకారం టిక్కెట్ల కేటాయింపు చేయడం పట్ల నేతల్లో, కార్యకర్తల్లో అసంతృప్తి వ్యక్త మవుతోంది. కొందరు సీటు కోల్పోయిన నేతలు సర్వే టీం కు డబ్బు ఎరచూపి అధికంగా మార్కులు వేయించుకున్నారన్న భావన వ్యక్తమవుతోంది. ఈ ట్రిక్కులు తెలియని అనేక మంది నేతలు నియోజకవర్గంలో మంచి చేసినా మార్కులు లేక టిక్కెట్లు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుండగా, పైకి దృఢంగా కనిపిస్తున్నప్పటికీ లోలోన అంతా లొసుగులమయంగా ఉందన్న సమాచారం అధిష్టానంకు తెలుసు. సర్వేల ఆధారంగా పరిశీలన చేస్తే సుమారు 10 నుంచి 12 నియోజకవర్గాలలో పార్టీ పరిస్థితి అంతగా లేదన్న వాదన విసన్పిస్తోంది. అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లోకి దూసుకెళ్ళిన వైసిపి ప్రభుత్వం పార్టీ బలోపేతం విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేసిందనటంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈక్రమంలో ఎక్కడ లోపాలు ఉన్నాయో ఇప్పటి నుంచి సరిచేసుకుంటే బాగుంటుందని లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు దాపురిస్తాయన్న వాదన విన్పిస్తుంది. జిల్లాలో కేడర్ మధ్య కొద్దోగొప్పో సమన్వయం ఉన్నప్పటికీ నేతల మధ్య సమన్వయం కొరవడి పార్టీకే చేటు తెచ్చే పరిస్థితులు ఉన్నాయి. ఈక్రమంలో ఎంపి శ్రీ కృష్ణదేవరాయలు పార్టీ నుంచి వెళ్ళిపోయే పరిస్థితలుకు దారితీసింది. అదే విధంగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా అధిష్టానంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలలో జరిపిన సర్వేలలో వచ్చిన రిపోర్టులు చూసిన పార్టీ అధిష్టాన పెద్దలకు దిమ్మతిరికే వాస్తవాలు కన్పిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా ను పరిశీలన చేసిన నేపథ్యంలో గుంటూరు, బాపట్ల నియోజకవర్గాల పరిస్థితిని ఎక్కన పెడితే ,పల్నాడు జిల్లాలో భారీ వ్యత్యాసం కన్పిస్తుంది.

**వారంలో అన్నీంటిని సరిచేయండి:**

వైసిపిలో నెలకొన్న అసంతృప్తి రాగాలను వారంలో సరిచేయాని ముఖ్యమంత్రి ఇవైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ పెద్దలకు అప్పట జెప్పినట్లు తెలుస్తోంది. ఎన్నికలు రెండు నెలలు మాత్రమే ఉన్న నేపథ్యంలో జాగ్రత్త వహించాలని తలిపినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ పనితీరుపై నర్మగర్మంగా అందరీకి అర్థమయ్యేటట్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సున్నితమైన వార్నింగ్ ఇచ్చినట్లు గా వ్యాఖ్యానించారు. ఎన్నిలకు రెండు నెలలు మాత్రమే ఉన్నాయని అందరం సమన్వయం చేసుకుని ముందుకు నడిస్తేనే విజయం సాధిస్తామని చెప్పటంతో నేతలు అలర్టు అయ్యారు. ముఖ్యంగా నియోజకవర్గాలలో ఏం జరుగతుందన్న విషయంపై ఆరా తీసుకున్న ముఖ్యమంత్రి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులను ఆదేశించి నట్లు తెలుస్తోంది. అదే విధంగా జిల్లా ఉన్న అన్నీ నియోజకవర్గాలలో ఉన్న కేడర్‌ను చైతన్య పరచాలని ఎవరైనా అసంతీప్తిగా ఉంటే వారితో మాట్లాడాలని సూచించినట్లు తెలుస్తోంది.

**అసంతృప్తికి కారణం ఏమిటీ..ఎక్కడుంది లోపం..?**

ప్రజల సంక్షేమం కోసం లక్షల కోట్లుతో సంక్షేమ పథకాలు అందిస్తుంటే అసంతృప్తి ఎందుకు వస్తుంది..ఎక్కడుందీ లోపం అన్న విషయాలపై వైసిపి అధిష్టానం ఆరా తీస్తున్నట్లు తెలుసోంది. రానున్న ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న తరుణంలో ఇలాంటి అసంతృప్తులు పార్టీ విజయావకాశాలకు ప్రతిబందకంగా మారుతాయన్న సంకేతాలు వెలువడుతున్నాయి. దీనిని అధిగమించకపోతే పార్టీ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్న భావనలో వైసిపి అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. క్షేత్ర స్థాయిలో పార్టీపై ఎందుకు అసంతృప్తి ఉందన్న రిపోర్టులు తెలయజేస్తున్న తరుణంలో తీసుకోవాల్సిన నిర్ణయాలను కూడా వెంటనే చేయాలని పార్టీ జిసమన్వయ కమిటి నేతలను ఆదేశించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ కేడర్‌లోనే ఎక్కువ సంతృప్తి ఉందన్న రిపోర్టులు తీసుకున్న అధిష్టానం మున్ముందు తీసుకోవాల్సిన చర్యలను తీసుకోవాలని కూడా సూచించింది. పార్టీకీ బలం కేడరే నన్న సత్యాన్నా గ్రహించాలని కూడా ఎమ్మెల్యేలకు సూచిస్తూ ఇప్పటి వరకు పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు ఇక నుంచి ఏమి చేయాలన్న విషయాన్ని ఎమ్మెల్యేలు గ్రహించాలని కూడా సూచించినట్లు తెలుసోంది.కాగా, 2024 ఎన్నికలకు అందరినీ 'సిద్ధం' చేయాలని ముఖ్యమంత్ర తీఇవైఎస్ జగన్మోహనరెడ్డి శనివారం నుంచి ఉత్తర కోస్తా నుంచి ఎన్నకల శంఖారావం పూరించనున్నారు.

## జిల్లా అధికారులకు ప్రశంసా పత్రాలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జిల్లా వైద్యా మరియు ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న 9 మందికి తమ విధి నిర్వహణలో చేసిన ఉత్తమ సేవలకు గాను 75వ గణతంత్ర గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శివశంకర్ ప్రశంసా పత్రాలను చేశారు. వీరిలో డాక్టర్ బి.రవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పలనాడు, డాక్టర్ బి.గీతాంజలి, జిల్లా ఇమినేషన్ అధికారి, ఆర్ రవీంద్ర రత్నాకర్, జిల్లా మలేరియా అధికారి, డాక్టర్ ఎన్ రాంప్రసాద్, జిల్లా కన్సల్టెంట్ నాణ్యత హామీ, షేక్ ఖాజావలి, హెల్త్ ఎడ్యుకేటర్, డాక్టర్ ఎస్ ప్రసాదరావు, మెడికల్ ఆఫీసర్ మాచవరం, డాక్టర్ బాలంకమ్మ బాయ్, మెడికల్ ఆఫీసర్ క్రోసూరు, బి రాజారత్నం, స్టాఫ్ నర్స్ దుర్గి మరియు పి ఆంజనేయులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ముప్పాళ్ళ తదితరులు ఉన్నారు.

# అంతుపట్టని జగన్ మార్కు రాజకీయం

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా** రాజకీయం.. వినటానికి, కనటానికి చాలా సాఫ్టుగా ఉంటుంది. దాని లోతుల్లోకి వెళితే ధనవంతులకు 'కవచం'లా కనిస్తుంది. ఆధునిక రాజకీయ వ్యవస్థలో ధనవంతులే రాజకీయాలను శాసించే పరిస్థితి ఉందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. స్వాతంత్రం సిద్ధించిన దగ్గర నుంచి నేటి వరకు బీసీలు పార్టీలకు పల్లకి మోసే బోయిలుగా ఉన్నారు. అయితే గత రెండు దశాబ్దాలుగా రాజకీయంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో బీసీల వస్తున్న రాజకీయ మార్పులకు అనుగుణంగా పార్టీలు తమ స్టాండును మార్చుకుంటున్నాయి. దీంతో బీసిలకు స్థానిక పీఠంపై 50 రిజర్వేషన్‌ను ఇచ్చి పదవులను కట్టబెడుతున్నారు. 2021 లో జరిగిన స్థానిక ఎన్నికల్లో 50 శాతంకు మించి ప్రధాన పార్టీలు అవకాశం కల్పించిన నేపథ్యంలో బీసిలకు కొంత ఊరట లభించిందని చెప్పవచ్చు. అయితే చట్ట సభలకు వీరికి అవకాశం మృగ్యమైన క్రమంలో 2024 ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్య నివ్వాలన్న డిమాండ్ జనాభాలో 60 శాతం ఓటర్లు ఉన్న క్రమంలో జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ సీట్లను కేటాయించాలన్న డిమాండ్ చేయాలని బీసీ సంఘాలు గత కొన్నేళ్ళుగా బీసీ నినదిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4776 నామినేటెడ్ పోస్టులకు గాను 3159 పదవులను బీసిలకు ఇచ్చి చరిత్ర సృష్టించారు.

**1983 నుంచి విప్తవాత్మక మార్పులు:**

బడుగులకు రాజకీయ ప్రాధాన్యత 1983 నుంచే ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రాకతో రాజకీయంలో విప్తవాత్మక మార్పులు తీసుకువచ్చారు. పాలన వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకురావాలన్న భావనతో మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు. అప్పటి వరకు పోటీ చేయలేని పరిస్థితిలో ఉన్న బీసి వర్గాలకు మండల వ్యవస్థలో చోటు కల్పించి రాజకీయ బిక్ష పెట్టారు. బీసిలు కూడా రాజకీయంలో తమ స్థానాన్ని పధిలం చేసుకునే దిశగా అడుగులు వేశారు. ఈ నేపథ్యంలో గత రెండు దశాబ్దాలుగా రాజకీయాలలో వస్తున్న మార్పులు బీలకు రాజకీయ పదవులను దగ్గరకు చేర్చిందని చెప్పవచ్చు. రాజకీయాలు మార్పులు సంతరించుకుటున్న క్రమంలో బీసిల ప్రాధాన్యత అధికమయింది. రాజకీయ చైతన్యం వస్తున్న కమ్రంలో యువత ఆలోచనలో కూడా మార్పులు వచ్చాయి. ఈనేపథ్యంలో చట్ట సభలలో కూడా అధిక బాగం బీసీలు అడుగు పెట్టాలన్న యోచనలో ఉన్నారు. ఇదిలావుండగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో అప్పటి వరకు వంటింటికే పరిమిత మైన మహిళలు రాజకీయ అరంగ్రేటం చేశారు. ఎంపిటీసీలు, జెడ్‌పిటీసిలు, ఎంపిపిలు,మున్సిఫల్ చైర్మన్లు, కౌన్సిలర్లు తదితర పదవవులను అలంకరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 1031 కోర్టు పరిధిలో కొన్ని ఉండగా, కొన్ని మున్సిపాలిటీ శివారు గ్రామాలను మున్సిపాలీటీలో విలీనం అయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లాల పునర్విభజన కారణంగా పల్నాడు జిల్లాలో సుమారు 527 గ్రామ పంచాయితీలు వీటిలో 50శాతం బీసీలకు, అదే విధంగా మహిళకు రిజర్వేషన్ కారణంగా 265 పంచాయితీలు వచ్చాయి. అదే విధంగా 28 ఎంపిపిలు,28 జెడ్‌పిటీసీలు,8 మున్సఇపాలిటీలలో 4 బీసిలకు కేటాయింపు సుమారు 450 ఎంపిటీసీలు,220 మున్సిఫల్ కౌన్సిలర్లలో సగం వరకు రిజర్వేషన్ల పుణ్యమా అని పదవులు దక్కాయి.

**డబ్బు ఉన్న వ్యక్తులకే సీటు ఇస్తున్న పార్టీలు:**

బీసీలే పార్టీలకు వెన్నెముక అని చెపుతున్న సందర్భములో పార్టీలు వారిని ఎప్పుడూ పల్లకి మోసే బోయిలుగానే చూస్తున్నారన్న భావన వ్యక్తమవుతోంది. బిసిలకు స్థానిక సంస్థల పదవులు అప్పజెబుతోన్న పార్టీలు చట్ట సభలకు మాత్రం రానివ్వడంలేదన్న వాదన విన్పిస్తుంది. ఆధునిక రాజకీయంలో డబ్బే పధ్రాన భూమిక పోషిస్తున్న తరుణంలో బీసిలకు సీట్లు ఇస్తే సీటు దక్కదన్న భావనలో పార్టీలు ఇతర సామాజిక వర్గాలకు సీట్లను కట్టబెడుతున్నాయి. ఈనేపథ్యంలో బీసిలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న సత్యాన్ని బిసి యువత గుర్తించింది. దీంతో చట్ట సభలకు దమాషా ప్రకారంగా సీట్లను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్మోహనరెడ్డి 2024 ఎన్నికల్లో బీసి మార్కు రాజకీయం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇందులో భగాంగా నర్సరావుపేట ఎంపి స్థానంకు బిసీ సామాజిక వర్గం నేతనురంగంలోకి దించుతున్నారు.

**2024లో బీసీలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే:**

2019 ఎన్నికల్లో మిగిలిన పార్టీలకంటే అధికంగా బీసిలకు సీట్లిచ్చి వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టారు. అత్యంత బీదవారిని పార్లమెంటుకు పంపిన ఘనత కూడా జగన్‌కు దక్కుతుంది. అనంతపురం జిల్లా హిందూపురం లోక్‌సభ స్థానానికి చిన్న బీసి సామాజిక వర్గం చెందిన సిఐ గోరంట్ల మాదవ్‌ను ఎంపిక చేసింది. అదే విధంగా అతి సామాన్య మైన ఎస్‌టి కుటుంబానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో పిఈటి టీచరుగా పనిచేస్తున్న గొట్టేటి మాదవి,చిన్న ఫోటో స్టూడియో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న తాటికొండకు చెందిన ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన నందిగం సురేష్‌ను పార్లమెంటుకు పింపిన వైనం బడుగు వర్గాలు జగన్‌కు జేజేలు పలుకాయి. అదే విధంగా పధ్రాన పార్టీలైన టిడిపి,ఇతర పార్టీలు కూడా బడుగు వర్గాలు చట్ట సభలకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్న యువత:**

రాజకీయాలలో వచ్చిని అవకాశాన్ని చేజారకుండా బడుగు వర్గఆలకు చెందిన యువత సద్వినియోగం చేసుకుంటుంది. 2001 నుంచి ప్రారంభమైన బీసీల రాజకీయ ప్రాధాన్యను 2007లో కూడా సద్వినియోగం చేసుకున్నారు. అదే విధంగా 2013, 2021లోకూడా అదే జోరును కొనసాగించింది. అయితే ఇదంతా స్థానిక సమరంలోనే సాగింది. ఇక నుంచి చట్ట సభలలో తమ వాణిని వినిపించాలన్న లక్ష్యంతో బీసీ యువత పోటీ చేసేందుకు ఉవ్విళ్ళూరుతోంది. ఇప్పటికే అనేక అంశాలలో నాయకత్వ లక్షణాలను చూపిస్తున్న బీసి యువత ఇక చట్ట సభలకు ఎలా వెళ్ళాలన్న కోణంలో నిశితంగా గమనిస్తున్నట్లు తెలుస్తుంది.

## ఉత్తమ కమిషనర్ అవార్డు అందుకున్న రమణబాబు



**మాచర్ల టౌన్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డును మాచర్ల మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. కమిషనర్ రమణబాబు నేతృత్వంలో మాచర్ల మున్సిపాలిటీకి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అనేక అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ తనకు ఉత్తమ పురస్కారం లభించడంలో పిన్నెల్లి సోదరులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు అధికారులు సహకారం ఉందన్నారు. ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబుతో పాటు మెప్మా సీఎంయం సుబ్బారావు, మున్సిపల్ ఆర్ఐ వెంగయ్య, కంప్యూటర్ ఆపరేటర్ రామరాజు ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ శకటాన్ని సిద్ధం చేసింది.. శకటంపై ప్రధానంగా తరగతి గదుల్లో డిజిటల్ క్లాస్‌బోర్డులు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లను విద్యార్థులు వినియోగించే తీరును బొమ్మలుగా రూపొందించారు..ఇక్కడ చదివిన పిల్లలు డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లుగా మారినట్లు చూపించారు..ఈ ఇతివృత్తంపై 55 సెకెన్ల థీమ్‌సాంగ్‌ను రూపొందించగా..శకటం అతిథుల ముందు సాగేటప్పుడు ఈ పాట ప్లే చేశారు.

**పల్నాడు జిల్లాలో సంబరాలు**

పల్నాడు జిల్లా నరసరావుపేటలోని డి.యస్.ఏ క్రీడా మైదానంలో శుక్రవారం 75వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోదుల కుటుంబ సభ్యులు సయ్యద్ జనాబ్ బేగం, బి.వెంకట లక్ష్మిలను జాయింట్ కలెక్టర్ సముచిత రీతిలో సత్కరించారు. అదేవిధముగా ప్రముఖ అంధ క్రికెట్ క్రీడాకారుడు అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డిని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మరియు యస్.పి. రవి శంకర రెడ్డి దుశ్శాలువ తో సత్కరించారు.

**ఆకట్టుకున్న ప్రదర్శనలు**

వివిధ శాఖలు నిర్వహించిన శకటాల ప్రదర్శనలో విద్యా శాఖ శకటం ప్రదమ బహుమతి, వ్యవసాయ అనుభంద శాఖల శకటానికి ద్వితీయ బహుమతి రాగా, గృహ నిర్మాణ శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది. వేడుకలలో భాగంగా వివిధ పాటశాల విద్యార్థినీ విద్యార్డులు పదార్శించిన నృత్య రూపకాలు ఆహుతులను అలరించాయి. ఏ.యం.జి. పాటశాల, చిలకలూరిపేట, విద్యార్థులు ప్రదర్శించిన తల్లీ భారతి వందన నృత్యానికి ప్రదమ బహుమతి, ఆక్సఫోర్డ్ హై స్కూల్, రావిపాడు విద్యార్థులు ప్రదర్శించిన జడ కోలాటానికి ద్వితీయ బహుమతి రాగా శంకరభారతి పురం పాటశాల విద్యార్డులు ప్రదర్శించిన పలనాడు పాటకు నృత్యం తృతీయ బహుమతి లభించింది. క్రీడా ప్రాగణం లో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్థాల్స్ లలో ప్రదమ బహుమతి అటవీ శాఖ, రెండవ బహుమతి ఉద్యాన వన శాఖకు, తృతీయ బహుమతి జిల్లా నీటి యాజమాన్య శాకకు లభించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖలో సిబ్బందికి ముఖ్య మంత్రి ఉత్తమ సేవ పురస్కారాలు లభించిన అమరావతి పల్లపు రాజు, పి.శంకరరావు, జి.వి.యస్.ఆర్.ఆంజనేయులును సత్కరించి పురస్కారాలు అందచేశారు.

## "గ్యాలెంటరీ అవార్డు" కి మురళీకృష్ణ ఎంపిక



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

2019లో శ్రీనగర్ వద్ద జరిగిన పుల్వామా ఉగ్ర దాడిలో 210 కోబ్రా బెటాలియన్ కు చెందిన జవాన్ శాఖమూరి మురళీకృష్ణ అమరుల య్యారు. ఆయన మరణానంతరం 2024 వ సంవత్సరం గణతంత్ర దినోత్సవ " గ్యాలెంటరీ అవార్డు" కి మురళీకృష్ణను ఎంపిక చేశారు. శుక్రవారం అమర జవాన్ స్వగ్రామమైన సత్తెనపల్లి మండలం, గుడిపూడి గ్రామం కి సి ఆర్ పి ఎఫ్ కమాండంట్ ఆర్.కె.పాండా, అడిషనల్ కమాండంట్ ఎన్. పి.రజిత, వారి సిబ్బంది, శాఖమూరి మురళీ కృష్ణ ఇంటికి వచ్చి వారి తల్లి తండ్రులైన రవీంద్ర బాబు, విజయ కుమారి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అమర జవాన్ తల్లికి ప్రశంసా పత్రమును అందజేసి, అమర జవాన్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో సత్తెనపల్లి రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ ఐ, సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

## ఉత్తమ ఎస్ఐగా తులసి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి (సెబ్) స్టేషన్ లో 100 వెహికల్స్ క్లియర్ చేసినందుకు ఎస్సై టి.తులసి కి ఉత్తమ ఎస్ఐగా ఎంపికయ్యారు. రిపబ్లిక్ డే సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగాతులసికి తోటి సిబ్బంది, సత్తె నపల్లి కి చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## కొమెర అంకారావు (జాజి ) ని అభినందిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్



కారంపూడి, మేజర్‌న్యూస్

ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా కారంపూడికి చెందిన పర్యావరణ వేత్త జాజికి రాజ్ భవన్ లో దక్కిన అరుదైన గౌరవం. అనంతరం జాజి రాసిన ప్రకృతి, అడవి, వైద్యం పుస్తకాలు మరియు 33.3% అడవులు వృద్ధి అయ్యే ఆలోచనలు, రూపకల్పన చేసే విధానం గురించి వ్యాసం రూపంలో రాసి ఇవ్వడం జరిగినది.

## గుండెపోటుతో యువకుడు మృతి

దాచేపల్లి, మేజర్‌న్యూస్



దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గామాలపాడు గ్రామానికి చెందిన దమ్మాల పాటి శీను(26) గత కొద్ది సంవత్సరాలుగా తనకు ఉన్న ఎకరం నర భూమిని సాగు చేసుకుంటూ నాలుగున్నర ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పంట వేస్తున్నాడు. గత రెండేళ్లుగా పంటలు సరిగా లేకపోవడం వల్ల దిగాలిచెంది అనారోగ్యం పాలై గుండె నొప్పి వచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన శ్రీను కి భార్య ఒక ఆడ, మగ సంతానం ఉన్నారు.

# డ్వాక్రా మహిళలను మోసం చేసిన చంద్రబాబు

### ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నాలుగో విడత విడుదల చేసిన వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీని పిడుగురాళ్ల పట్టణంలో శాసనసభ్యుడు కాసు మహేష్ రెడ్డి పంపిణీ చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, శ్రీనివాస కాలనీలోని పార్కు స్కూలు, గొల్లపల్లి డొంక పరిధిలోని సచివాల యాల్లో డ్వాక్రా అక్క ,చెల్లెమ్మలకు వైయస్సార్ ఆసరా చెక్కులను ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వరుసగా నాలుగవ విడత డ్వాక్రా సంఘాలకు ఆసరా పథకం ద్వారా నిధులను విడుదల చేశారు అన్నారు. డ్వాక్రా మహిళలు స్వయం సమృద్ధి సాధించాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆసరా పథకాన్ని ఏర్పాటు చేశారన్నారు. అలాగే డ్వాక్రా మహిళలు వ్యాపార రంగంలో రాణించాలన్న ఉద్దేశంతో డ్వాక్రా మహిళా మార్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇంటికి దీపం ఇల్లాలు అనే విధంగా మహిళలు ఆర్థికంగా ఎది గితే వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉంటా యన్నారు. ప్రభుత్వం ఆసరా నిధులను విడుదల సందర్భంగా గత మూడు రోజులుగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆయా డ్వాక్రా సంఘాలకు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేస్తున్నారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తు న్నారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడు తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, అయి తే వాటిని చెల్లించకుండా తుంగలో తొక్కార న్నారు. అబద్ధపు హామీలను ఇచ్చి డ్వాక్రా మహిళ లను మోసం చేశారని, అందుకే 2019లో ఎన్నికల లో తెలుగు దేశం పార్టీని ప్రజలు చిత్తుగా ఓడించా రన్నారు. 2014 ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి సంబంధించిన వీడియోని సెల్ ఫోన్ ద్వారా డ్వాక్రా మహిళలకు వినిపించారు. డ్వాక్రా మహిళ సంఘాలు ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలుపుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అయ్యా కార్యక్రమా లలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, జైలాబ్దిన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతా రామారావు, మండల అధ్యక్షుడు చల్లా పిచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయ కులు ఎండీ గఫార్ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నం సత్యనారాయణ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు



కారంపూడి, మేజర్‌న్యూస్

మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం చింతపల్లి గ్రామంలో ఉన్నం సత్యం పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఉన్నం సత్యనారాయణ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మరెడ్డి అన్నారు. ఉన్నం సత్యనారాయణ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందగా శుక్రవారం పెద్దఖర్మ సందర్భంగా చింతపల్లి గ్రామానికి టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరు మామిల్లా మధుబాబు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉన్నం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు,జిల్లా ఉపాధ్యక్షులు పంగులూరు అంజయ్య,మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్,చప్పిడి రాము, పంగులూరు పుల్లయ్య,కటికలా బాలకృష్ణ,మస్తాన్ జాని,తుపాకుల రత్తయ్య,పంగులూరు లక్ష్మయ్య, వజ్రం నాయక్,బాలూ నాయక్,మహంకాళి శ్రీనివాస రావు, గమిడి పూర్ణయ్య, నా గారపు రాముడు,కాల్వ పేరయ్య. పల్లి శెట్టి. శ్రీనివాసరావు. తోట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ టోర్నమెంట్‌లో కృష్ణవేణి విద్యార్థిని ప్రతిభ

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

తెలంగాణ రాష్ట్రం , కరీంనగర్ జిల్లా నందు ఈ నెల 19 వ తేదీ నుంచి 21 వ తేదీ వరకు నిర్వహి ంచిన ఆలిండియా ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్ లో అండర్ 11 బాలికల విభాగంలో మాచర్ల పట్ట ణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యా ర్థిని యన్.దీక్షిత రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరచి 4 వ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, చెస్‌కోచ్ కటా రపు కాంతి కిరణ్, విద్యార్థినిని అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# గౌరవ డాక్టరేట్ అందుకున్న కొత్త రామకృష్ణ

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణానికి చెందిన కొత్త రామకృష్ణ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. గత పది సంవత్సరాలుగా సేవా కార్యక్రమంలో పాల్గొంటున్న కొత్త రామకృష్ణ గుర్తించి ఈ డాక్టరేట్ ను అందజేయడం జరిగిందని బిషప్ ఆనంద్ కుమార్ తెలిపారు. హైదరాబాదులోని హెచ్ ఎస్ సి యూనివర్సిటీ ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రిపబ్లిక్ వేడుకల్లో గౌరవ డాక్టరేటిని ప్రధానం చేస్తారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్త రామకృష్ణ నీ ఎన్నుకోవడం జరిగింది. బిషప్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ... సేవా కార్యక్రమాల్లో ముందుండి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను డాక్టరేట్ ప్రదానం చేశామని తెలియజేశారు. యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ దయానంద్ మాట్లాడుతూ... సేవా కార్యక్రమాలతో పాటు పీహెచ్డీ చేసిన వారికి కూడా డాక్టర్ ప్రధానం చేస్తామని, అందులో భాగంగా సేవా కార్యక్రమాల్లో గత పది సంవత్సరాలు నిర్వహిస్తున్న కొత్త రామకృష్ణ కి గౌరవ డాక్టరేట్ తో పాటు మదర్ తెరిసా నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డును కూడా అందిస్తున్నామని తెలియజేశారు. మదర్ తెరిసా బెస్ట్ నేషనల్ అవార్డుని ప్రతి సంవత్సరం ఒకరికి మాత్రమే ప్రదానం చేస్తామని తెలియజేశారు.కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ఈ డాక్టరేట్ తో బాధ్యత మరింతగా పెరుగుతుందని మా సేవా కార్యక్రమాలు గుర్తించి ఈ డాక్టరేట్ ప్రధానం చేయటం నా అదృష్టంగా భావిస్తున్నానని మునుముందు కూడా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సర్వీస్ చేయడం ముందు ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ సి యూనివర్సిటీ బిషప్స్, వైస్ చాన్సలర్ దయానంద్, బిషప్ ప్రేమానందం , ప్రొఫెసర్ విజయ్, యూనివర్సిటీ పెద్దలు పాల్గొన్నారు. కొత్త రామకృష్ణ మిత్రులు ముప్పవరపు సత్యనారాయణ, కాకర్ల రమేష్, నవీన్ కుమార్, రాఘవేంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





గురజాల, మేజర్‌న్యూస్

మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమణ కాంత్ రెడ్డిజెండాను ఆవిష్కరించారు. కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి జి.వెంకటేశ్వర్లు, సీనియర్ సివిల్ జడ్జి పివిఎ్స శేషాద్రి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి షర్మిల, అడిషనల్ సివిల్ జడ్జి కేవీవి సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జానీ భాష, న్యాయవాదులు రామిరెడ్డి, కలివేల్లు ప్రభుదాస్, కర్ర చిన్న కోటేశ్వరరావు, చెన్నకేశవరావు, కోట శ్రీనివాసరావు, కత్తి చలమ రాజు, జ్ఞాన సుందరి తదితరులు పాల్గొన్నారు.

**పిడుగురాళ్ల రూరల్ మున్సిపల్ కార్యాలయంలో ...**

75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వేడుకలను మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జాతీయజెండా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సాధించిన సమరయోధులను వారి ఫలాలను స్మరించుకోవాలని,భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం భిన్నత్వంలో ఏకత్వమని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టులో గణతంత్ర వేడుకలు

వినుకొండ మేజర్‌న్యూస్



స్థానిక జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా న్యాయమూర్తి ఎం.మహతి, బారసోసియేషన్ అధ్యక్షుడు చాగంటి వీరాంజనేయ చౌదరి జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ల చిత్రపటములను పూలమాలతో ఆవిష్కరించి తదుపరి న్యాయమూర్తి జాతీయ జెండాని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రత్యేకత గురించి వారు ప్రసంగించారు .తదుపరి న్యాయవాద సంగం అధ్యక్షులు వీరాంజనేయ చౌదరి గణతంత్ర దినోత్సవ సందర్భంగా, న్యాయమూర్తికి, న్యాయవాద సంఘ సభ్యులకు, ఇంకా హాజరైన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేయగా తదుపరి అందరూ వందేమాతర గీతం, జాతీయగీతమును ఆలపించి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మరియు న్యాయవాద సంఘ కార్యవర్గము , న్యాయవాద సంఘ సీనియర్ మరియు జూనియర్ సభ్యులు, ఏ.పీ.పి ఇంకా కోర్టు సిబ్బంది న్యాయ వాద గుమస్తాలు , పోలీసులు, పాల్గొన్నారు.

# అబద్ధాలు చెప్పే అరవిందబాబును ప్రజలు నమ్మరు:ఎమ్మెల్యే




నరసరావుపేట మేజర్‌న్యూస్

అబద్ధాలు చెప్పే అరవిందబాబును ప్రజలు నమ్మే రోజులు పోయాయని ఇకనైనా నీ అబద్ధాలు చెప్పటం మానుకోవాలని త్వరలో ప్రజలు సరైన బుద్ధి నీకు చెబుతారని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిపి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అరవింద్ బాబు నోరు తెరిస్తే అబద్ధాలేనని ఎప్పుడు మాట్లాడిన గోపిరెడ్డి గుటకాలు.., మటకాలు.., గంజాయి లెక్కలు అమ్ముతున్నాడంటూ మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు గతంలో చిలకలూరిపేట రోడ్ లో గల భూమి నీ ఎమ్మెల్యే గోపిరెడ్డి కబ్జా చేశారంటూ ప్రచారం నిర్వహించారని తర్వాత భూమి వాళ్ళు వచ్చి పొలం మాది అని చెబితే నోరు మూసుకొని ఊరుకున్నాడని మరల రెండు రోజుల క్రితం రాయపాడు రోడ్లో గల పొలం ఎమ్మెల్యే కబ్జా చేశాడంటూ పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు అభివృద్ధి చేసింది ఎమ్మెల్యే గోపిరెడ్డి కాదా అని అన్నారు కోట్ల రూపాయల ఖర్చుతో నరసరావుపేటని అభివృద్ధి చేశామని అన్నారు కోటప్పకొండను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. ఎమ్మెల్యేని తిడితే సీటు వస్తుందని భ్రమతో అరవింద్ బాబు మాట్లాడుతున్నాడని అన్నారు శివారు కాలనీలో గత 20 సంవత్సరాలుగా మంచినీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని వైయస్సార్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు ఇప్పించిన ఘనత నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి దే నని అన్నారు. ముస్లింలకు షాపులు కడుతుంటే అంజుమాన్ కమిటీ నిర్వహిస్తున్న షాపుల పై కోర్టులో వేసింది అరవింద్ బాబు కాదా అని అన్నారు. మేము సీఎం జగన్ గారితో మాట్లాడి క్యాబినెట్ లో పెట్టి ముస్లిమ్స్ కి అండగా ఉంది మేము కాదని అన్నారు మేము ఎక్కడ అభివృద్ధి చేస్తుంటే అక్కడికి వచ్చి కోర్టులో వేయటం అభివృద్ధిని ఆటంక పరచడం అరవిందబాబు చేస్తున్నాడని అది సరైన పద్ధతి కాదని అన్నారు ఏదైనా ఉంటే ప్రజా క్షేత్రంలో తేల్చుకుందామని రానున్న ఎన్నికలలో పోటీకి రావాలని ప్రజలే గెలుపు ఓటమి నిర్ణయిస్తారని అన్నారు ఇప్పటికైనా అరవింద్ బాబు మాట్లాడటం నేర్చుకోవాలని ప్రజలు బుద్ధి చెప్పే టైం త్వరలో ఉందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా మాట్లాడుతూ నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పై అరవింద్ బాబు అనుచిత వ్యాఖ్యలు చేయటం సరైన పద్ధతి కాదని అన్నారు అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే పై నిందలు వేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా అరవింద బాబు మాట్లాడటం నేర్చుకోవాలని అన్నారు. పాలపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి దక్కుతుందని అన్నారు అరవింద బాబు ఇప్పటికైనా నీ మాటలు మానుకోవాలని ప్రజలు నమ్మరని నీవు చెప్పాయని అబద్ధాలు అని ప్రజలందరికీ తెలుసు అని అన్నారు ఎమ్మెల్యే పై ఇంకొకసారి మాట్లాడితే నీ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు...8వ వార్డు ఇంచార్జ్ కరిముల్లా మాట్లాడుతూ గతంలో శివారు కాలనీలో మంచి నీరు లేక చాలా మంది ఇబ్బంది పడ్డారని వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మంచినీ నీరు కుళాయిలను ఏర్పాటు చేశారని అన్నారు. సి సి రోడ్లు, డ్రైనేజీలు వైయస్సార్ ప్రభుత్వం లోనే నిర్మించారని అన్నారు. అరవిందబాబు అభివృద్ధి చూసి మాట్లాడాలని తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకోమని అన్నారు నరసరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ఎమ్మెల్యే గోపిరెడ్డి కాదా అని అన్నారు. ఎవరో రాసిన కాగితాన్ని చూసి అరవింద్ బాబు మీడియాతో మాట్లాడుతున్నాడని నిజం తెలుసుకొని అరవింద్ బాబు మాట్లాడాలని అభివృద్ధి చూసి ఓర్పుకోలేక ఎమ్మెల్యే గారి పై నిందలు మోపుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాన్ , కందుల ఎజ్రా, వెంకటేశ్వరరావు , శ్రీనివాస్ రెడ్డి, పచ్చవ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చందూ ఆంజనేయులుకు గిడుగు జాతీయ పురస్కారం ప్రధానం



మాచర్ల, మేజర్‌న్యూస్:

విశ్రాంత ప్రిన్సిపల్ చందు ఆంజనేయులు గిడుగు జాతీయ పుస్కారంనకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సేవా రంగంలో జాతీయ పురస్కారాన్ని సంస్థ అధ్యక్షురాలు గిడుగు కాంతి కృష్ణ బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చందు ఆంజనేయులు విద్య, కళారంగా, సినీరంగా, సేవా రంగాలలో అందించిన ఉత్తమ సేవలకు గాను అవార్డును ప్రధాన చేయడం జరిగిందన్నారు. అనంతరం చందు ఆంజనేయులు మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి సేవా రంగంలో తనకు గిడుగు జాతీయ పురస్కారాన్ని అందించిన సంస్థ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. భవిష్యత్తులో సేవా రంగంతో పాటు మరిన్ని రంగాలలో విశిష్ట సేవలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డు అందుకున్న చందు ఆంజనేయులును ఆయా రంగాల ప్రముఖులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## యరపతినేని సమక్షంలో టిడిపిలోకి చేరిన వైసీపీ శ్రేణులు



పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్

పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుమణిశెట్టి ఆంజినేయులు,నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త దాచేపల్లి, సయ్యద్ సైదా, కమతం వెంకట్రావు, కొప్పుల శేఖర్, కరాలపాటి మల్లేశ్వరరావు గుప్తా, వాసవం అచ్చయ్య (గామాలపాడు), దాచేపల్లి పట్టణానికి చెందిన మరికొందరు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగు దేశంపార్టీలో చేరారు. వీరికి యరపతినేని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సిఐ టీ.బాలకృష్ణ




గురజాల, మేజర్‌న్యూస్:

నరసరావుపేట పట్టణంలో జరిగిన 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన గురజాల పట్టణ సీఐ టి.బాలకృష్ణకు కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్నారు. విధులలో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

## శ్రీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం

దాచేపల్లి మేజర్ న్యూస్ :

దాచేపల్లి మండలం శ్రీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు శనివారం మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ అంతరాయం ఉంటుందని నడికుడి సబ్ స్టేషన్ దగ్గర శ్రీనగర్ సబ్ స్టేషన్ కు వచ్చె 33 కెవి లైన్ మరమ్మతుల వర్కు జరుగుతుంది కావున శ్రీనగర్ 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్, పొందుగుల, శ్రీనివాసపురం, రామాపురం, గామాలపాడు గ్రామాలకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని రూరల్ ఏఈ దండా నాగేశ్వరరావు తెలిపారు.

## అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ ఆద్వర్యంలో యాచకులకు దుప్పట్లు పంపిణీ




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

"అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ" ఆద్వర్యంలో యాచకులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో దాత "క్యాలిబర్ టైలర్ జానీ" సహకరంతో సత్తెనపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ లో ఉన్న యాచకులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డు ఏ ఎస్ ఐ పిల్లుట్ల ఆంజనేయులు మాట్లాడుతూ... ప్రతి యువత సామాజిక సేవా దృక్పదంతో మెలగాలని అన్నారు. పేద కుటుంబాలను గుర్తించి వారికి నిత్యావసర సరుకులు, అన్నదానం, విద్యార్థులకు పీజు చెల్లింపు, పుస్తకాలు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు హర్షణీయం అన్నారు. సంస్థ దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సభ్యులు పిక్కలి శివ,విప్పర్ల కొండలు,గొట్టం వెంకటేష్, పిక్కిలి రత్తయ్య, మల్ల వెంకటేశ్వర్లు, బి.శ్రీకాంత్, షేక్ చిన్న షరీఫ్, పిల్లుకతుపుల నాగేశ్వరరావు, తేటనీళ్ల అప్పయ్య పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకలు



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించినటువంటి 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన జాతిపిత మహాత్మా గాంధీకి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నెహ్రూ కి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ఎంపీపీ అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ముడాల వెంకటేశ్వర్ రెడ్డి అనంతరం మన జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థినీ విద్యార్థులకు ఈ75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ అల్లు సత్యవతి మాట్లాడుతూభారత రాజ్యాంగ ప్రవేశిక స్ఫూర్తి ద్వారా అన్నింటిలో సమాన న్యాయం అందించాలని, కుల, మత, జాతి, లింగ వివక్ష లేకుండా దేశంలోని పౌరులందరు సమానమని, భారత రాజ్యాంగం తెలియ జేస్తుందన్నారు. రాజ్యాంగంలో బాల, బాలికలకు అరుదైన హక్కులు, అవకాశాలు కలిగి ఉన్నాయని, అంబేద్కర్ నీ స్ఫూర్తిగా తీసుకోని ఎదగాలన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించారని, వాటిలో ప్రధానంగా జీవించేహక్కు, రక్షణపొందేహక్కు, అభివృద్ధి చెందేహక్కు, భాగస్వామ్యపు హక్కు పొందుపరిచటం జరిగిందని, రాజ్యాంగంలో కుల, మత, వర్గం, వైఖల్యం పేరుతో వివక్ష చూపారాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సభ్యులు, ఎండిఓ కాశయ్య, మండల కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏవో అవార్డు అందుకున్న లక్ష్మారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

ఉత్తమ వ్యవసాయ అధికారిగా కట్టా లక్ష్మారెడ్డి పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఎస్పీ రవిశంకర్ రెడ్డి చేతుల మీదగా పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో శుక్రవారం జరిగిన 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనకు ఉత్తమ వ్యవసాయ అధికారిగా అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ఉత్తమ అవార్డు అందుకున్న లక్ష్మారెడ్డిని ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీసీలను అనగదొక్కిన జగన్

- వైసిపి పాలనలో బీసీలపై పెరిగిన దాడులు
- జయహో బీసీ సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- ఎమ్మెల్యేలను మార్చడం కాదు- జగన్ మార్చేందుకు ప్రజలు సిద్ధమయ్యారు
- ఓటమి ఖాయమని నిర్ధారణకు వచ్చిన జగన్
- పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు



వినుకొండ, మేజర్‌న్యూస్

ఒక్క ఛాన్స్ అని నమ్మించి గద్దెనెక్కిన జగన్ రెడ్డి బీసీలను అణగదొక్కి ద్రోహం చేశాడని పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రమైన ఈపూర్లో జరిగిన జయహో బీసీ సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన జీవి ఆంజనేయులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి లక్షల కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి మేక వన్నె పులిని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని తెలిసి ఓటమి భయంతో జగన్మోహన్ రెడ్డి దేవునిపై భారమని చెప్పడం ప్రజలకు తేటతెల్లమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 ఎమ్మెల్యే స్థానాలు మార్చేందుకు వైసిపి సిద్ధమైన ప్రజలు జగన్ రెడ్డిని మార్చేందుకు సిద్ధమయ్యారని స్పష్టం చేశారు. తల్లి చెల్లిని తరిమివేసి వారికి అన్యాయం చేయడమే కాక, అడ్డమని బాబాయిని తొలగించిన ప్రబుధుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. మరో చెల్లి సునీతను అనేక ఇబ్బందులు పెడుతున్నారని, ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల నియమితులు కాగానే జగన్ సినిమా అర్థమైందని అద్దేవా చేశారు. ఓటమి ఖాయమని జగన్ రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చి దేవుడు దయ అని భారం వేయడంతో వైసీపీ ఎమ్మెల్యేలు ఎంపీలు ఎవరి దారి వారు చూసుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు హయాంలో ఆదరణ పథకం ద్వారా బీసీలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం 75 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి బీసీలకు తీరని అన్యాయం చేశారని అన్నారు. బీసీ రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి తగ్గించి జగన్ రెడ్డి బీసీలకు ద్రోహం చేశాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు చెందిన 30 పథకాలకు పైగా వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు.. వైసిపి పాలనలో బీసీలకు 56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక రూపాయి కూడా కేటాయించలేదని, ఆయా కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లకు కుర్చీలు కూడా లేకుండా జగన్ రెడ్డి బీసీలను అవమానపరిచారని దుయ్యబట్టారు. జగన్ రెడ్డి అరాచక పాలనకు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన సంయుక్తంగా 167 ఎమ్మెల్యే స్థానాల్లో విజయం సాధించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో బీసీలకు టిడిపి కొండంత అండగా ఉంటుందని, వినుకొండ నియోజకవర్గంలోని బీసీ లందరికీ తాను అండగా ఉంటానని బీసీలంతా ఐక్యంగా ఉండి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఆయన మనవి చేశారు. టిడిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుట్టుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ 4:30 ఏళ్ల వైసిపి పాలనలో బీసీలు ఆర్థికంగా బలహీన పడటమే కాకుండా బీసీలపై భౌతిక దాడులకు పాల్పడిన ఘనత సీఎం జగన్కే దక్కుతుందన్నారు. బీసీ సామాజిక వర్గాల పిల్లలు విదేశాల్లో చదువుకునేందుకు నాడు చంద్రబాబు నాయుడు విదేశీ విద్య పథకం ద్వారా పది లక్షల రూపాయలు సాయం అందించడం జరిగిందని, కార్పొరేషన్ల ద్వారా రుణ సౌకర్యం కల్పించి బీసీల అభ్యున్నతికి టిడిపి పాటుపడిందన్నారు. 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి 16 వేల మంది బీసీలు పదవులు కోల్పోవడానికి జగన్ రెడ్డి కారకుడని ఇటువంటి నీచమైన వ్యక్తిని బీసీలంతా ఐక్యంగా తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర జనసేన నాయకులు నిస్సంకర శంకర రావు,అలాగే నియోజకవర్గ సమన్వయకర్త కొనిజేటి నాగ శ్రీను రాయల్, పొట్లూరి సైదారావు న్యాయ వాది సిద్దయ్య నియోజకవర్గ బీసీ సెల్ కమిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల గోవిందరాజులు, ఈపూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కాటం వెంకట కోటేశ్వరరావు, బెల్లంకొండ సైదులు బచ్చనబోయిన సుబ్బరాయుడు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమల శెట్టి బాలయ్య, టిడిపి నాయకులు చంద్రశేఖర్ యాదవ్, బయలు అడుగు రామయ్య, దండే కోటేశ్వరరావు, పాలగాని రామాం జనేయులు, ముద్దా లక్ష్మయ్య, గన్నమనేని వెంకయ్య, రాపర్ల జగ్గారావు, మీసాల మురళీకృష్ణ యాదవ్, పగడా శ్రీనివాసరావు,, నందూరి ఆంజనేయరాజు, వనికుంట సర్పంచి సుబ్బయ్య, ముద్దా నాగలక్ష్మయ్యా, చెవుల వెంకట వీరయ్య, నాగబ్రహ్మం, బిసి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

మాచర్ల, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి మాచర్ల నియోజకవర్గం ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మహనీయుల



త్యాగాలను ఆదర్శంగా తీసుకుని సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేయాల న్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సెయింట్ ఆన్స్ ఉషోదయ స్కూల్‌లో ...

వినుకొండ మేజర్ న్యూస్: నియోజకవర్గం, విఠం రాజుపల్లి నందు గల సెయింట్ ఆన్స్ ఉషోదయ స్కూల్ లో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు నాయకులు, విద్యార్థులు. ముందుగా పట్టణంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన జాతి ఆవిష్కరణలో భాగంగా పాల్గొని జెండా వందనం అనంతరం ప్రసంగించారు కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులకు విశ్వాస పాత్రుడు.. కొణిజేటి రోశయ్య

- ఆర్యవైశ్యులది పిరికితనం కాదు.. మర్యాదస్తం.
- నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం.
- స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి మునిజేటి రోశయ్య విగ్రహావిష్కరణలో మంత్రి అంబటి
- కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ మంత్రి డొక్కా, ఎమ్మెల్యే మద్దాళి గిరి, గుబ్బా, నిమ్మకాయల



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్

అన్ని శాఖలను సమర్దవంతంగా నిర్వహించి, గుండె ధైర్యం కలిగి, ఆర్యవైశ్యులకు అండగా నిలిచిన రోశయ్య జీవితం ఆదర్శనీయమని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ కాస్త ఇబ్బంది అయినా సరే ముక్కు సూటి తత్వం కొణిజేటి వద్దనే నేర్చుకున్నానన్నారు. రోశయ్యను తట్టుకోలేక అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శాసనమండలి వ్యవస్థనే రద్దు చేశారని గుర్తు చేశారు. మున్సిపల్ చైర్మన్ పదవిని ఆర్యవైశ్యులకు కేటాయించి నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు స్థానం కల్పించామన్నారు. పూర్వ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం, సయోధ్య కుదర్చటంలో కొణిజేటి దిట్ట అన్నారు. సునితమైన నేర్పరితత్వం, చమత్కారవంతమైన ప్రసంగం రోశయ్య సొంతమన్నారు. ఆయన జీవితం నుండి నేటితరం రాజకీయ పాఠాలు నేర్చుకోవచ్చుని వివరించారు. గుంటూరు ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ ఎన్ టీ రామారావు కు, చంద్రబాబు నాయుడుకు తన చమత్కారాల వాగ్దాటితో చెమటలు పట్టించడం రోశయ్యకే సాధ్యమన్నారు. గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు మద్దాళి గిరి మాట్లాడుతూ... కొణిజేటి సలహాలు తీసుకోకుండా పాలకులు ఎవరూ సమర్థవంతమైన పరిపాలనను అందించేవారు కాదన్నారు. ఈ ప్రభుత్వ పరిపాలనలో వర్తకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉందన్నారు. ర్రాష్ట్ర పర్యావరణ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బా చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. రోశయ్య పుణ్యంతోనే ఒక స్థాయికి రాగలిగానన్నారు. మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రోశయ్యను అనునిత్యం ప్రోత్సహించా రన్నారు. పూర్వ శాసన సభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ... విగ్రహాల ఏర్పాటుకు నేను వ్యతిరేకం కాదని అయితే రోశయ్య పేరుతో ఒక ప్రాంతానికో, భవనానికకో పేర్లు పెట్టుకోవడం, ఆయన పేరుతో సామాజిక చైతన్య ,ప్రోత్సాహ కార్యక్రమాలు నిర్వహిస్తే మంచిదన్నారు. ముందుగా ముఖ్య అతిథులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ,గవర్నర్,కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు అభద్రతాభావం లేకుండా, రౌడీయిజాన్ని అణచివేసి అంబటి ప్రశాంతమైన పరిపాలన అందిస్తున్నారని ప్రశంసించారు. ఏఎంసీ చైర్మన్ బాబురావు ,పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు డాక్టర్ గీతా హాసంతి, నియోజకవర్గ నాయకుల పక్కాల సూరిబాబు , రాష్ట్ర బంగారు వర్తక సంఘ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్ , వై ఎస్ ఆర్ సిపి రాష్ట్ర వాణిజ్య విభాగం సంయుక్త కార్యదర్శి వెలుగూరి శరత్, పల్నాడు జిల్లా కార్యదర్శి అచ్యుత శివప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, క్రియాశీల కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నరసరావుపేట మేజర్‌న్యూస్:



నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్య నిర్వాహణ కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర ఎచ్ ఆర్ డి సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, నాయకులు మన్నాన్ షరీఫ్, గొట్టిపాటి జనార్దన్ బాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, రాపర్ల జగ్గారావు, కుమ్మెత కోటిరెడ్డి, కోటా నాయక్, బాల రాజు, పులిమి రామిరెడ్డి, పునుగోటి శ్రీనివాసరావు, మహిళా నాయకురాళ్లు దాసరి ఉదయ్ , కోసూరి రాధికా, పాదార్థి రాజేశ్వరి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

నరసరావుపేట మేజర్‌న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ల పాలనలో నాలుగు లక్షల కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్న జగన్ రెడ్డికి ప్రజా తిరుగుబాటు అర్థమై ఓటమిని ఊహించి భయంతో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే దిగిపోవడానికి ఆలోచించనని చెప్పడం జగన్ రెడ్డి అవినీతి అక్రమ పాలన ప్రజలకు అర్థమైందన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నా వెంట్రుక కూడా పీకలేరు.., నన్నే నమ్మండి.. మిమ్మల్ని నమ్ముకున్న అంటూ ప్రతిఏటా ప్రజల్ని నమ్మించేందుకు ఊకదంపుడు ప్రకటనలు చేసి నేడు హ్యాపీగా దిగిపోతానని జగన్ రెడ్డి అనడం వెనుక పెద్ద కారణం ఉందన్నారు. ఐదేళ్లలో ప్రజా వనరులను ప్రజలను దోపిడీ 4 లక్షల కోట్లు దోచుకున్నారని అన్నారు.

10 లక్షల కోట్లు పైగా అప్పులు చేసి నేడు రాష్ట్రాన్ని అప్పుల భూమిలోకి నెట్టివేసి ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి దిగజారించాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు రానివ్వకుండా తరిమి వేయడమే కాక పెట్టుబడులు పెట్టే వారిని బెదిరించారని విమర్శించారు. వీటన్నింటినీ కప్పిపుచ్చుకునేందుకు సంతోషంగా తన పదవి నుండి దిగిపోతానని అంటున్నట్లు తెలిపారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి అధికారం ఇచ్చినందుకు ప్రజలంతా నష్టపోయి జగన్ రెడ్డిని ఎప్పుడు గద్దించి ఇంటికి పంపుదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. నాలుగు కోట్లు ఇండియా టుడే కి ధారబోసి పెయిడ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసుకున్నారని, విద్యా వ్యవస్థ గురించి వివరించకుండా దిక్కుమాలిన రాజకీయ ప్రసంగం ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు. నాణ్యమైన విద్యలో రాష్ట్రం 2018 న 3వ స్థానంలో ఉండగా ప్రస్తుతం 19వ స్థానానికి పడిపోయిందని కేంద్రం విడుదల చేసిన ఫౌండేషనల్ లెర్నింగ్, న్యూమరసి నివేదిక ప్రకారం బహిర్గతమైందన్నారు. ఇలా ఐదేళ్లపాటు రాష్ట్ర ప్రజలను దోచుకుని లక్షల కోట్లు కూడబెట్టుకున్న జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకొని దిగిపోతానని కథలు అల్లుతున్నారని, మీ అవినీతి అక్రమాలు అరాచకాలను ప్రజలు ఎప్పుడో గుర్తించాలని, వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి సరైన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన అన్నారు.

**పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు**



## అయోధ్య రామాలయ నిర్మాణం .. కీలక ఘట్టాలు

బాబ్రీ మసీదు నిర్మాణం నుంచి రామాలయ నిర్మాణం పూర్తయ్యే వరకు జరిగిన కీలక ఘట్టాల గురించి తెలుసుకుందాం..

- 1528...అయోధ్యలో రాముడి జన్మస్థలమని హిందువులు భావించే చోట మొఘల్ చక్రవర్తి బాబర్ మసీదును నిర్మించాడు. బాబ్రీ మసీదును మొఘల్ చక్రవర్తి కమాండర్ మీర్ బాకీ నిర్మించారు.
- 1853..ఈ స్థలం గురించి హిందూ-ముస్లింల మధ్య హింసాత్మక ఘర్షణలు జరిగాయి. దీంతో బ్రిటిష్ వారు మసీదు లోపలి భాగాన్ని ముస్లింలకు, మసీదు వెలుపలి ప్రాంతాన్ని హిందువులకు కేటాయించారు.
- 1885.. అయోధ్య రామ జన్మభూమి వ్యవహారం తొలిసారిగా కోర్టుకు చేరింది. బాబ్రీ మసీదు పక్కనే రామ మందిరాన్ని నిర్మించేందుకు అనుమతి ఇవ్వాలని ఫైజాబాద్ కోర్టులో మహంత్ రఘువర్‌దాస్ అప్పీల్ దాఖలు చేశారు.
- 1949.. వివాదాస్పద నిర్మాణంలోని మధ్య గోపురం కింద రామ్ లల్లా విగ్రహం కనిపించింది. దీంతో స్థానికులు అక్కడ పూజలు చేయడం మొదలు పెట్టారు. ఆందోళనలు జరగటంతో దీనిని వివాదాస్పద ప్రాంతంగా ప్రకటించి తాళం వేశారు.
- 1950.. రామ్‌లల్లా విగ్రహం బయటపడిన ప్రాంతంలో విగ్రహాలు ఉంచి.. పూజలు చేసేందుకు అనుమతించాలని పరమహంస రామచంద్ర దాస్ ఫైజాబాద్ కోర్టులో కేసు వేశారు.
- 1959.. వివాదాస్పద స్థలాన్ని స్వాధీనం చేసుకుసేందుకు నిర్మోహి అఖారా కోర్టుకు వెళ్లింది.
- 1961..మసీదు లోపలి రామ్ లల్లా విగ్రహాన్ని తొలగించాలని కోరుతూ యూపీ సున్నీ వక్ఫ్ బోర్డు కోర్టుకు వెళ్లింది.
- 1986.. మసీదు తలుపులు తెరవాలని, హిందువులు పూజలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఫైజాబాద్ జిల్లా కోర్టు తీర్పునిచ్చింది.
- 1981.. ఆ ప్రాంతం తమకు అప్పగించాలని యూపీలోని సున్నీ వక్ఫ్ బోర్డు కేసు వేసింది.
- 1986.. హిందువులు పూజలు చేసేందుకు ఈ స్థలాన్ని తెరవాలని ఫిబ్రవరి 1వ తేదీన స్థానిక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. (అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ)
- 1989.. స్థానిక కోర్టు ఆదేశాలను కొనసాగించాలని అలహాబాద్ హైకోర్టు ఆగస్టు 14న తీర్పు ఇచ్చింది.
- 1990 అద్వానీ దేశవ్యాప్తంగా రథయాత్రను ప్రారంభిం చారు. 1990 అక్టోబరులో కరసేవకులపై కాల్పులతో గొడవలు పెరిగాయి.
- 1992.. బాబ్రీ మసీద్‌ను డిసెంబర్ 6వ తేదీన కూల్చేశారు. తర్వాత చెలరేగిన హింసలో వేల మంది చనిపోయారు. ఈ ఘటనతో రామ మందిరం కోసం ఉద్యమం ఉధృతంగా మారింది.
- 2001 బాబ్రీ కూల్చివేత, హింస కేసులో స్పెషల్ జడ్జి అద్వాణీ, కల్యాణ్ సింగ్ సహా 13 మందిని నిర్దోషిగా ప్రకటించారు.
- 2002 హిందూ భక్తులు వెళ్తున్న రైలుకు గోద్రాలో నిప్పు పెట్టారు. ఈ ఘటనలో 58 మంది చనిపోయారు. తర్వాత చెలరేగిన హింసలో 2వేల మందికి పైగా మృతి చెందారు.
- 2002.. వివాదాస్పద స్థలం యాజమాన్య హక్కుల అంశం అలహాబాద్ హైకోర్టుకు చేరింది. దీనిపై ఇదే సంవత్సరం ధర్మాసనం విచారణ ప్రారంభించింది.
- 2002... జియొలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మసీదు కింద ఆలయం ఉన్నట్లు ఆధారాలతో నివేదిక సమర్పించింది.
- 2010.. వివాదాస్పద స్థలాన్ని సున్నీ వక్ఫ్ బోర్డు, నిర్మోహి అఖారా, రామ్ లల్లాకు మూడు సమాన భాగాలుగా విభజించాలని సెప్టెంబర్ 30వ తేదీన హైకోర్టు తీర్పు చెప్పింది.
- 2011.. వివాదాస్పద స్థలాన్ని మూడు సమాన భాగాలుగా పంచాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన్న తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది.
- 2017...మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు హిందూ, ముస్లిం పార్టీలకు సూచించింది.
- 2018.. వివాదాస్పద స్థలానికి సంబంధించిన సివిల్ అప్పీళ్లపై ఫిబ్రవరి 8వ తేదీన సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించింది.
- 2019, మార్చి 8...అయోధ్య కేసు మధ్యవర్తిత్వానికి సుప్రీంకోర్టు ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. 8వారాల్లోగా ప్రొసీడింగులను పూర్తి చేయాలంది.
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటయ్యి..రోజువారీ విచారణను ప్రారంభించింది. ఆగస్టు 6 నుంచి 16వ తేదీ వరకు విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. నవంబర్ 9న తీర్పునిచ్చింది.
- 2019, నవంబరు 9 అయోధ్యపై సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. వివాదాస్పద స్థలం మొత్తాన్ని రామ్‌లల్లాకే కేటాయించింది. మసీదు నిర్మాణానికి 5ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కేంద్రం, యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.
- 2020..ఆగస్టు 5న నరేంద్ర మోదీ రామ మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
- 2024.. జనవరి 22వ తేదీన రామాలయంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగింది.









## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**39 ఫుల్ బాటిల్స్, కార్ సిజ్**

**అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు**

**ఎక్సైజ్ సీఐ వెంకట రమణ**



గురజాల, మేజర్‌న్యూస్

అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి 39 ఫుల్ బాటిలను, కారును సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట రమణ తెలిపారు. పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమకున్న సమాచారం మేరకు పట్టణంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మాచర్ల నుండి గురజాలకు షిఫ్ట్ డిజైర్ కారులో అక్రమంగా తరలిస్తున్న వ్యక్తినీ అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 39 ఫుల్ బాటిల్ను స్వాధీనం చేసుకొని, కార్ సిజ్ చేసి, రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. అలాగే నడికుడి రైల్వే స్టేషన్ వద్ద తెలంగాణ మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని నాలుగు బాటిల్లను సిజ్ చేసి 41 ఏ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. అక్రమ మద్యం తరలించిన, విక్రయాలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటేే బ్రహ్మానాయుడు: అనిల్‌కుమార్



వినుకొండ మేజర్‌న్యూస్

వేల్పూరు గ్రామ అభివృద్ధి గురించి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు పై మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా సమాధానం ఇచ్చారు .వేల్పూరు వాసులు, వినుకొండ లోని ఎమ్మెల్యే కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో శావల్యపురం మండల ఎంపిపి ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ ,సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, ఈపురు మార్కెట్ యాడ్ చైర్మన్ చుండిరి వేంకటేశ్వర్లు వారి వ్యాఖ్యల పై ఖండించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బొల్లా బ్రహ్మానాయుడు చేసేదే చెప్పారని అన్నారు. వారు ఏదైన చెప్పిందే చేసి చూపించరాని,అయితే స్వార్ధం ప్రయోనాల కోసం వేల్పూరు లో వైసీపీ నుండి కొందరు టీడీపీ లో చేరుతూ, అభివృద్ధి ఎక్కడ లేదంటూ తెలిపారు. అభివృద్ధి పై మీరు వేసిన ప్రశ్నలకు మాదెగ్గర అనేక సమాధానాలు ఆధారాలతో సహా ఉన్నాయని,రికార్డ్ లతో సహా అభివృద్ధి పై చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని, అభివృద్ధిని చూసేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు పదేళ్ల పాలనలో ఆయన చేసిన అభివృద్ధి, ప్రస్తుత మా శాసనసభ్యులు బ్రహ్మానాయుడు పాలనలో నియోజకవర్గంలో మాగ్రామం ను ఎవరు ఎంత అభివృద్ధి చేశారో చేస్తే నే అర్ధం అవుతుందన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం



గురజాల, మేజర్ న్యూస్

గురజాల పట్టణానికి చెందిన వేముల బాల యేసు కుమార్తె అయిన నేహా అనే చిన్నారి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుందని విషయం తెలుసుకున్న గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో బాల యేసుకి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కలిగిన అడప శ్రీనివాసరావు, శరమళ్ళ హనుమంతరావు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జయహో బీసీ కార్యక్రమం



పెదకూరపాడు మేజర్‌న్యూస్: పెదకూరపాడు స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో శుక్రవారం పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ మాజీ శాసన సభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ అధ్యక్షతన జయహో బీసీ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరావతి మండలం పెదకూరపాడు మండలం బిసి సోదరులు పాల్గొన్నారు. బీసీ సోదరులు ఏర్పాటు చేసుకున్న ఈ కార్యక్రమంలో కొమ్మాలపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర శుభాకాంక్షలు తెలిపి అంబేద్కర్ గాంధీజీ జ్యోతిరావు పూలే సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ సమానత్వం స్వాతంత్రం అన్నారు. అనంతరం బీసీ సమావేశంలో మాట్లాడుతూ బీసీల ప్రగతి తెలుగుదేశంతోనే సాధ్యమని చెప్పారు. అన్న ఎన్టీఆర్ చంద్రన్న చట్టసభల్లో బీసీలకు సముచిత రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ నిశ్చయించుకుందని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు తగ్గించి వైసిపి వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. ప్రభుత్వం నిలబడాలంటే బీసీ సామాజిక వర్గాల ఓట్లే పునాదని జయహో బీసీ సపరేట్ మేనిఫెస్టో బీసీలకు తెలుగు దేశం పార్టీ తయారు చేస్తుందని బీసీలను పైకి తీసుకురావాలని చంద్రబాబు తపన పడుతున్నారని అన్నారు. కార్యక్రమానికి బీసీ సెల్ రాష్ట్ర విభాగ తెలుగుదేశం పార్టీ మద్దిరాల గంగాధర్ అధ్యక్షత వహించగా రాష్ట్ర జిల్లా బీసీ నాయకులు పాల్గొన్నారు. బీసీ నాయకులు మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో కష్టపడి పనిచేసి శ్రీధర్ అన్నను గెలిపిస్తామని నినాదం చేశారు. ఎన్ని పొలం పనులు ఉన్నా అందరూ వచ్చారంటే మీ అందరికీ శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని శ్రీధర్ అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రజలను తన అన్నదమ్ములుగా అక్క చెల్లెలుగా భావిస్తానని శ్రీధర్ అన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకోవాలని తపన తనలో ఉంటుందన్నారు. బిసి నాయకులు ఉత్సాహంతో ఆవేశంతో గద్గత స్వరంతో శ్రీధర్‌ని గెలిపించుకుంటామని నినాదాలు చేశారు. తెలుగుదేశంపార్టీ నాయకులు అర్తిమల్ల రమేష్ మల్లాది విష్ణు శౌరియ్య తులసిరాం పతకమూరి కోటేశ్వరావు జానీ వడ్లమూడి అప్పారావు అబ్బాస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం గుంటుపల్లి నాగే శ్వరావు బిసి నాయకులు రాంబాబు రమాదేవి గాదే సూర్య నారాయణ మోదుగుల చంద్రశేఖర్ బీసీ నాయకులు కార్యకర్తలు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం పారద్రోలాలంటే ప్రతి విద్యార్థి చదువుకోవాలి

**శాసనమండలి, ప్రభుత్వవిప్ జంగా**



దాచేపల్లి మేజర్‌న్యూస్

దాచేపల్లి పేదరికాన్ని పారద్రోలాలంటే ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి తెలిపారు. దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలోగణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మనకు నిజమైన స్వాతంత్రం 1950 జనవరి 26న వచ్చిందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి భావి భారత పౌరులని నాడు ఇదే స్కూల్లో నేను చదువుకున్నప్పుడు ఎటువంటి వసతులు లేవని వర్షం వచ్చినా కానీ కారుతూ ఉండేదని ఆ రోజుల్లో బడికి పంపించాలంటేనే తల్లిదండ్రులు సుముఖంగా ఉండరని కానీ నేడు ప్రతి పేదవారు కూడా చదువుకోవాలనే ఉద్దేశంతో మన గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని ఉపాధ్యాయులు కూడా పదో తరగతి విద్యార్థులకు ఉదయాన్నే స్పెషల్ క్లాసులు ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్నారని పాఠశాలకు సహకరిస్తున్న దాతలకు కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గన్నే సైదా, పాదాల అప్పారావు, చడమల సత్యనారాయణ బిరవల్లి చలమయ్య, గద్దల వేదమని, మాసెట్టి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



మాచర్ల, మేజర్‌న్యూస్

పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 8,80,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వవిప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి శుక్రవారం అందజేశారు. చింతరెడ్డి నరసమ్మ 1,30,000 నలిఅర్జున్ 60,000పోరెడ్డి లక్ష్మారెడ్డి 2,40,000 నాగండ్ల ఆంజనేయులు 4,50,000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ తురక కిషోర్, లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ బూదాల మరియమ్మ, గొట్టం బ్రహ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

# బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ





పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం మండలంలోని జనపాడు గ్రామంలో ఘనంగా జరిగింది. జానపాడు గ్రామానికి వచ్చిన మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుకు గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో ఎదురొచ్చి ఘన స్వాగతం పలికుతు పుల వర్షం కురిపించారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న యరపతినేని గ్రామంలో ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ మిని ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన 6గ్యారంటీ లను వివరించారు. అలాగే వైసిపి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ప్రజలకు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజలు సుఖ శాంతులతో జీవించాలంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి ఘన విజయాన్ని అందించాలని కోరారు. రానున్న 5 సంవత్సరాలలో టిడిపి ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ లోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి వచ్చే ఆదాయం వివరించి, భవిష్యత్తుకు గ్యారెంటీ – ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో నమోదు చేయించి, గ్యారెంటీ కార్డును ఆయా కుటుంబ సభ్యులకు అందచేశారు.

**భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిఫెస్టో ఇలా ఉంది.**

మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్ళు నిండిన ఆడబిడ్డ నెలకు రూ.1500 లు,తల్లికి వందనం పథకం కింద చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15,000 లు దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణం. ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు 20లక్షలు ఉద్యోగాలు. ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ. 3,000 లు.అన్నదాత పథకం" కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000ల ఆర్థిక సహాయం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి మంచి నీరు పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జానపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు, పిడుగురాళ్ల, మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.